# “ఒక వివాహము జరిగెను”

# (2:1–11)

తండ్రీ, మీ కుమారుడైన యేసుక్రీస్తు యొక్క మహిమను మేము వీక్షించుచుండగా, మీ మహిమను మేమందరము ఈ లేఖన భాగంలో అనుభవించ గలుగుదుము గాక, ఆయన మహిమగల నామములో ప్రార్థిస్తున్నాము. ఆమేన్.

కాలము, స్థలము మారేకొలది ఆచారాలు తప్పక మార్పు చెందుతాయి, కాని పెండ్లిండ్లు మాత్రం ఎల్లప్పుడు కొన్ని ఒత్తిడులు కలిగియుంటాయి. ఏదో ఒక కారణాన, ఔచిత్య వంతులైనవారిని సంకటమైన స్థితిలో పెట్టుతూ ఉంటాయి. యోహాను 2:1–11లో, యేసు వివాహానికి వెళ్లినప్పుడు అక్కడ ఆయన కూడా యిరకాటాన్ని అనుభవించినట్టు చెపుతుంది. ఈ సంఘటనలో ఆయన చేసింది గమనించితే మనుష్య కుమారుడు (1:51) నిజంగా ఎవరో అదే ఆయనను గూర్చి తెలుపుతుంది.

## యేసు ఒక వివాహానికి వెళ్లాడు (2:1, 2)

యేసు తల్లి ఒక వివాహానికి ఆహ్వానించబడింది. వారికే సొంతంగా ఆహ్వానం ఉండో, లేక మరియకు వచ్చిన ఆహ్వానాన్ని పురస్కరించుకొనో, యేసును ఆయన శిష్యులును కూడా ఆ వివాహానికి హాజరయ్యారు. అది గలిలయలోని కానా అనే గ్రామంలో, దాని చోటు అనిశ్చితం. ఒక గొప్ప బైబిలు తర్జుమా దారుడైన జారోము (క్రీ.శ. 345–420), రాత్రులందు కానా యొక్క దీపాలు యేసు యొక్క చిన్ననాటి గృహం ఉన్న నజరేతునుండి చూడవచ్చునని చెప్పాడు.

మొదటి శతాబ్దంలోని యూదుల పెండ్లిండ్ల గూర్చి చాల సంగతులు తెలిసినా, వారి ఆచార వ్యవహారాలను గూర్చిన వివరాలు మనకు అంతగా తెలియవు. పెండ్లి కుమారుని యింటివద్ద, పెండ్లి కుమార్తె లేకుండానే కార్యక్రమం ఆరంభిస్తునట్టు మనం అనుకుంటాం. అతని స్నేహితులు, యింటివారు ఆనందంతో కూడిన ఒక గుంపుగా ఆ పట్టణమంతట తిరిగినట్టున్నూ, తరచుగా దూరపు, పెండ్లి కుమార్తె యింటికి చుట్టివచ్చే రోడ్లలో పయనించి వస్తున్నట్టు కన్పిస్తుంది. అక్కడే వివాహపు మహోత్సవం జరుగు తున్నట్టుంది. పెండ్లి కుమార్తె యింటి వద్దనే ఉత్సవం జరిగిన పిమ్మట, నూతన వధూవరులతో వచ్చిన జనమంతా మరోసారి ఊరంతా ఊరేగారు. ఈసారి వారు పెండ్లి కుమారుని యింటికి వెళ్లారు. అక్కడ ఒక వారం దినాలవరకు విందులు జరిగాయి. యోహాను 2లో ప్రభువైన యేసు వెళ్లిన వివాహంలో కూడా దాదాపుగా యివన్నీ జరిగి ఉండవచ్చు.

ఆ ఉత్సవంలో యేసు పూర్ణంగా పాల్గొన్నాడు. అది సంతోషకరమైన సమయం, ఆనందించుతూ నవ్వుకొంటూ ఉండే సమయం. ఆ వివాహంలో కలిసికోవాలని ప్రభువు కోరుకున్నట్టు పాయింట్ మిస్ కాకూడదు సుమీ! అక్కడ నీవు ఆయనను ఊహించగలవా? ఇతర అతిథులతో ఆయన కలిసి నవ్వుతూ ఆహ్లాదంగా మాట్లాడడం నీవు ఊహించుకో గలవా? నీ మనస్సులో నీవు చిత్రించుకున్న యేసు ఆనందాన్ని అనుభవించేవాడేనా? వివాహపు వేడుకలో ఆయన కలిసియున్నాడా? లేఖనంలోని ఈ యేసు నిశ్చయంగా కలిసియున్నాడు. సి. హెచ్. స్పర్జన్, 19వ శతాబ్దపు ఆంగ్లేయ సువార్తికుడు దైవికమైన సంతోషాన్ని గూర్చి యిలా అన్నాడు:

> ఆత్మలను సంపాదించే వారందరికి నేను సంతోషపడమని చెప్తుతాను; చులకన స్వభావము మరియు అల్పము కాదు, కాని సుఖప్రదమైన మనస్తత్వం. చిరక కంటె తేనెకే ఎక్కువ ఈగలు పట్టుతాయి. తన చూపులో పాతాళాన్ని ధరించుకున్నవానికంటె తన వదనంలో పరలోకాన్ని ధరించుకున్న వానిచేత ఎక్కువ ఆత్మలు పరలోకానికి నడిపింపబడతాయి.[1]

విలియమ్ బార్క్లే యిలా వ్యాఖ్యానించాడు: "సంతోషంగా ఉండడం నేరమని యేసు ఎన్నడు ఎంచలేదు. ఆయన అనుచరులు మాత్రం అలా ఎందుకు ఎంచాలి?"[2]

వివాహపు విందును కిటికీలో గుండా తొంగిచూచి యేసు ఉండడాన్ని సంతోషంగా మనం గమనించాలని యోహాను కోరుతున్నట్టు నేను నమ్ముతున్నా. ఆయన చేయవలసింది చాలా ఉంది. లోకంలో దుష్టత్వముంది, ఆ త్రోవలో అడుగు భాగాన సిలువ వేచి ఉంది. ఈ ఆలోచనలన్నీ యేసును ఎల్లప్పుడు ఒత్తిడిగాను, భారమైన హృదయంలోను ఉంచుతూ ఉండవచ్చు; అయితే మనుష్య కుమారుడు విందును ఆరగించడం, స్నేహితుని దర్శించడం, పెండ్లి కుమార్తె పెండ్లి కుమారుని గౌరవించడం, కానాలో జరిగిన వివాహ ఉత్సవంలో పాల్గొనడం వంటి పనులకు సమయం తీసికొన్నాడు. ఆనందించడానికి అవకాశం యేసు కలిగించడు అనే భావన అసంపూర్ణమై ఉంటుంది.

## యేసు కుటుంబానికి సర్దుబాటు చేశాడు (2:3-5)

ఉత్సవం కొనసాగుతూ ఉండగా, "ద్రాక్షారసమైపోయింది" (2:3). పరువుపోయే ఆ పరిస్థితికి పరిష్కారం చూచే బాధ్యత యేసు తల్లి వహించినట్టుంది. దాన్ని గూర్చి ఏదైనా చేయుమని ఆమె తన కుమారుని అడిగింది. యేసు ఏమి చేయాలి అనే సంగతి ఆమె ఆయనకు చెప్పలేదు. "వారికి ద్రాక్షారసము లేదు" (2:3) అని మాత్రం ఆమె ఆయనతో చెప్పింది. అందుకు యేసు "ఆమెతో – అమ్మా, నాతో నీకేమి (పని)? నా సమయమింకను రాలేదు" అని అన్నాడు (2:4). అక్షరార్థమైన గ్రీకులో – "నాకు నీకు ఎందుకు?" అన్నట్టుంది. అప్పటికప్పుడు యేసు మాటలు మనకు బాధ కలిగించవచ్చు. మన ఆదరణకొరకు ఆయన ఎంతో మానవత్వాన్ని కనుపరచినట్టున్నాడు. తన తల్లియెడల అమర్యాదగాని, క్రూరంగా గాని ఉన్నట్టు నేను నమ్మను. మరియు ఆయనను ఆమె ఆ పరిస్థితిలో ఇరికిస్తే, అతని శ్రేష్ఠమైన లేక ఘనమైన పనికి చిక్కు కలుగవచ్చుననే విసుగును

ఆయన కనుపరచియుండవచ్చునని తలంచుతాను.

మానవ కుటుంబానికి చెందిన ఒత్తిడులకు బలవంతాలకు యేసు తట్టుకొంటూ ఉండాలనేది బహు ముఖ్యంగా యిందులో మనం చూస్తాం. ఆయన “శరీరధారియై” యుండడంలో భాగంగా జీవితంలో కుమారుడు, సహోదరుడు అనే బాంధవ్యాన్ని ఆయన అనుభవించాడు. తన ఖ్యాతి విస్తరించుతున్నందుకు నిరసనగాను అసూయగాను ఆయన సహోదరులు సిగ్గుమాలిన విరోధ బుద్ధిని కనుపరచినట్టు 7వ అధ్యాయంలో మనం చూస్తాం. తన తల్లితో ఈ సమస్యను పరిష్కరించుకొనడం, తన సహోదరుల యొక్క చెడ్డ స్వభావాలతో ఆయన పని చేయడంవలన ఆయనను గూర్చిన శ్రేష్ఠమైన రూప చిత్రం మనకు లభిస్తుంది. మరోవిధంగా అది మనకు లభించదు.

కుటుంబం, ప్రభువుకు ఎలాగో మనకు కూడా అతి ముఖ్యమయ్యింది. అలాగే సంకీర్ణమైంది. కుటుంబ బాంధవ్యాలు గందరగోళంగా ఉంటాయి, మనం కోరుకొనని పరిస్థితులను తరచుగా ఎదుర్కొనేలా చేస్తాయి. మన కుటుంబాల్లో, మహా గొప్ప ఆనందాలు, గాఢమైన బాధలను మనం ఎరుగుదుము. బాంధవ్యాలు బహు సన్నిహితంగా ఉంటాయి, నిలకడగా మారుతూ ఉంటాయి, తరచుగా తబ్బిబ్బు చేస్తాయి. మనం మన తల్లిదండ్రులను ప్రతిదీ ఎరిగిన దేవునివంటివారనే తలంపుతో ప్రారంభిస్తాం. కొంత కాలం దాటివచ్చిన తరువాత వీరు అంతా ఎరిగినవారేనా అనే అనుమానం వస్తుంది, తరువాత వారి జ్ఞానంతో ఒప్పింపబడే కాలం తిరిగి వచ్చింది. తరముల మధ్య నిలిచి, మనం ఎంత స్వాధీనంలో ఉండాలి లేక మనం ఎంతవరకు స్వాధీనంలో ఉంచుకోవాలి అని ఆశ్చర్యపోతూ ఉంటాం!

వివాహము వద్ద, కుటుంబ ప్రభావాలచేత కలవరపడి పలు దిక్కులకు యేసు లాగబడుతున్నాడు. ఒక వైపు తన తల్లియెడలనున్న ప్రేమ గౌరవాలు రెండోవైపు తన బాధ్యత విషయమైన భక్తి లేక సమర్పణ అనే రెండింటి మధ్య యేసు నిలిచియున్నాడు. “మంచి” మరియు “అతి శ్రేష్ఠము” అనే వాటిమధ్య సంఘర్షణలో ఆయన ఉన్నాడు. తన తల్లి యొక్క కోర్కె తన పరమ తండ్రి యొక్క చిత్తము అనే రెండింటిని ఆయన తప్పనిసరిగా నెరవేర్చాడు. యేసును భర్తగా గాని తండ్రిగా గాని చూడగలిగే అవకాశం మనకెన్నడు రానిదైయుండగా, వయస్సు వచ్చిన కుమారునిగా ఆయనను మనం చూడగలుగుతాం. కుటుంబంలో భాగమైయున్నందున చిక్కు సమస్యలతో కూడిన పరిస్థితులను ఆయన సమర్థించవలసి వచ్చింది. దాన్ని బట్టి, కుటుంబంలో జీవించే మనమందరం కృతజ్ఞులమైయుండ బద్ధులం!

### యేసు దేవుని మహిమను బయలుపరచాడు (2:6-11)

అద్భుతములు చేయగలవాడుగా విస్తృతంగా తెలియబడడానికి సమయం యింకా రాలేదని తన తల్లికి తెలియజేసిన యేసు, అక్కడ నిలిచియున్న విందు పరిచారకులవైపు తిరిగి, సమీపముగానున్న ఆరు రాతి బానలను నీళ్లతో నింప నాజ్ఞాపించాడు. వారికి చెప్పబడినట్టే, బానల అంచులమట్టుకు వారు నిండుగా నీళ్లతో నింపారు. ఆ నీళ్లలో కొంచెం విందు ప్రధాని వద్దకు కొనిపొమ్మని ఆ సేవకులకు ఆయన ఆజ్ఞాపించాడు.

మరలా వారు నమ్మకంగా ఆయన మాటకు విధేయత చూపారు. ఆ విందు ప్రధాని ఆ నీళ్లను రుచి చూచినప్పుడు, అది ద్రాక్షారసంగా మారినట్టు గుర్తించాడు. వాస్తవానికి, ఆ పెండ్లి విందులో అది బహు శ్రేష్ఠమైన ద్రాక్షారసంగా మిగిలిపోయింది! శ్రేష్ఠమైన ద్రాక్షారసాన్ని కడసారిగా ఉంచుకొనే వింతైన అలవాటును గూర్చి ఆ విందు ప్రధాని పెండ్లి కుమారుని లేక యింటివారిని సహా అడిగాడు.

"గలిలయలోని కానాలో, యేసు ఈ మొదటి సూచక క్రియను చేసి తన మహిమను బయలుపరచెను; అందువలన ఆయన శిష్యులు ఆయనయందు విశ్వాసముంచిరి" (2:11) అంటూ యోహాను ఈ సంఘటనను ముగించాడు. "సూచక క్రియ" అనే పదము యోహానుకు ప్రాముఖ్యమైనది. 2నుండి 12 అధ్యాయాలలో ఏడు ప్రధాన సూచక క్రియలు దాఖలు చేయబడ్డాయి. ఈ పదము యేసు చేసిన మహత్తరమైన కార్యములు లేక అద్భుతాలకు ఉపయోగింపబడింది. సూచక క్రియ అనేది అద్భుతము కంటె మించినది. అద్భుతం జరిగించి మూలాన్ని – దేవుడు తన కుమారునియందు పని చేస్తున్నాడు లేక పనిలో ఉన్నాడని జనులకు సూచించే – అద్భుతమది. నీటిని ద్రాక్షారసముగా మార్చిన సూచక క్రియ జరిగించడంలో – "యేసు తన మహిమను ప్రదర్శించాడు" (2:11), దేవుడు నిజంగా తనయందున్నట్టు ఆయన బయలుపరచాడు. ఒక సూచక క్రియను చూడడంవలన వచ్చే సరియైన ప్రత్యుత్తరం – ఆయన శిష్యులు ఏమి జరిగించారో దాన్ని చేయడమే: వారు విశ్వసించారు. రెండు కీలకమైన పదాలు: "సూచక క్రియలు," "విశ్వాసం" అనేవి యోహాను ఉద్దేశము యొక్క ప్రతిపాదనలో కలిసికట్టుగా కన్పిస్తాయి:

> మరియు అనేకమైన యితర సూచక క్రియలను యేసు తన శిష్యులయెదుట చేసెను; అవి యీ గ్రంథమందు వ్రాయబడియుండలేదు గాని యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను (యోహాను 20:30, 31).

## ముగింపు

విశ్వసించడానికి స్పష్టమైన ఆహ్వానంగా ఈ సంఘటన మనముందు ఉంచబడింది వాస్తవం. తన్ను యేసు ఏమని చెప్పుకున్నాడో తాను అదే అయ్యున్నట్టు ఆ సూచక క్రియ ప్రదర్శించింది. వస్తువులను లేక పదార్థాలను మార్చగల శక్తి ఆయనకు ఉన్నట్లు కూడా అది ప్రదర్శించింది. ఈ సంఘటనలో నీళ్లు ద్రాక్షారసంగా మార్చబడింది. తరువాత, అంధకారంలో నశించినవారు వెలుగును ప్రకాశింపజేయు దేవుని పిల్లలుగా మార్చబడ్డారు. ఏదియెలాగున్నా, ఈ లేఖన భాగము యోహాను సువార్త అంతటి సందర్భంలో మనం ఉంచాలి. ఇది యేసు చేసిన మొదటి సూచక క్రియ – అన్నిటికంటె అల్పమైనదై ఉండవచ్చు. తరువాత గొప్ప సూచక క్రియలు గొప్ప విశ్వాసానికి పిలుపునిస్తున్నట్టు మనం చూడబోతాం. ప్రస్తుతానికి, "నీవు సూచక క్రియను చూచావా? యేసును గూర్చి నీవేమనుకుంటున్నావ్? నీవు విశ్వాసమందు ఎదుగుతున్నావా? నీవు వెదకుతూ, ఆలకిస్తూ, గమనిస్తూ, అనుసరిస్తూ ఉంటావా?" అని అడిగితే చాలు.

సూచనలు

[1]C. H. Spurgeon, *Lectures to My Students* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1970), 170. [2]William Barclay, *The Gospel of John*, vol. 1, The Daily Study Bible Series, rev. ed. (Philadelphia: Westminster Press), 85.